# జూలై24 విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### విద్యార్థి యువజన సంఘాల పిలుపు



**ఆదోని,జూలై22.అక్షర టైమ్స్:-** కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తును అంధకారంలోకి కేంద్ర ప్రభుత్వం అంధకారంలోకి నెట్టి ప్రశ్నించే వారిపైనా నిరంకుశ పద్ధతిలో నిర్బంధాన్ని విధిస్తుందని అన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు, బాష్ప వాయువులు ప్రయోగించి తీవ్ర గాయాలపాలయ్యేల డిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరు ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేసిన తప్పుకు జవాబుదారీగా ఉండాలని ప్రశ్నిస్తే క్రూరంగా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు. పోలీసుల దాడిలో ప్రస్తుతం ఒక విద్యార్థిని చావుబతుకుల మధ్య ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. మరొక్కనిమిషం కూడా విద్యా శాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ ఉండకూడదని హెచ్చరించారు. ఛలో లోక్ భవన్, విద్యాసంస్థల బంద్ అందరూ కలిసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దస్తగిరి ,పిడియుఎస్ జిల్లా అధ్యక్షుడు అఖండ,మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాలపై కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదని వాపోయారు. నీట్ పరీక్షా లీకేజ్ కారణంగా రాష్ట్రంలో 50 వేల మందికి పైగా విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారని తెలిపారు. రాష్ట్ర అధికార, ప్రతిపక్ష నేతలు నిరుమేదపాలని డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీకేజ్ గురయ్యాయని, ఇది కోట్లలో వ్యాపారం అని అన్నారు. పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్, బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఉమేష్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేశులు మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థులు శాంతి యూతంగా ర్యాలీ చేపడితే పోలీసులను మొహరించి, ఇంటర్ నెట్ ఆపేయడం, మెట్రోలను ఆపేయడం చుస్తే బీజేపీ ప్రభుత్వం యువత పోరాటానికి భయానికి లోనవుతుందనేది స్పష్టంగా అర్థమవుతుందని తక్షణమే ఇప్పటికైనా స్పందించి, దర్మేంద్రప్రధాన్ ను బర్త్ రఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్ కార్యదర్శి శశిధర్, నాయకులు లోకేష్ ,రవి, అలీ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మోహన్, ్రాణుూా పట్టణ కార్యదర్శి శివ పాల్గొన్నార

# తల్లికి వందనం పథకంతో ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు

### తల్లి చేతికి నేరుగా ఆర్థిక సాయం..

### విద్యాభివృద్ధి లక్ష్యంగా తల్లికి వందనం :

### గుడిసె అది కృష్ణమ్మ

### హామీల అమలులో మరో ముందడుగు 'తల్లికి వందనంతో' కుటుంబాలకు ఆర్థిక భరోసా

**ఆదోని,జూలై22.అక్షర టైమ్స్:-**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి విద్యార్థి చదువుకు అండగా నిలవాలనే సంకల్పంతో "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల పిల్లల చదువుకు అవసరమైన ఖర్చులను సులభంగా భరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువును మధ్యలో మానేయకుండా ప్రోత్సహించడం, తల్లిని కుటుంబ నిర్ణయాల్లో మరింత భాగస్వామిని చేయడం, ప్రతి ఇంటిలో విద్యకు ప్రాధాన్యత పెంచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలియజేశారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు, ధ్రువీకరణ ప్రక్రియలను పూర్తి చేసుకుని ఈ పథకం ప్రయోజనాలను పొందాలని ఆమె కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత సచివాలయాలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్న ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసం ఉంచుతున్నారని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్య నారాయణ, ఉమ్మిసలీం, శ్రీకాంతరెడ్డి, మురళి, బెస్తఓంకార్, బజారప్ప, సాదిక్ వలి, బాబురావు, మల్లికార్జున, రాఘవరెడ్డి, కుప్పగళ్ హనుమంతు, రాజశేఖర్, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.






# ఢిల్లీ సర్కార్ సంచలన నిర్ణయం..
# ఇకపై వారానికి రెండు రోజులు 'వర్క్ ఫ్రమ్ హోమ్'..!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రత్యేక విజ్ఞప్తికి ఢిల్లీ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఇంధన పొదుపును ప్రోత్సహించేందుకు వీలుగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా గురువారం సంచలన ప్రకటన చేశారు. ఈ నూతన ప్రణాళిక ప్రకారం, ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు ఇకపై ప్రతి వారం రెండు రోజుల పాటు ఇంటి నుంచే పని చేయాల్సి ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రత్యేక విజ్ఞప్తికి ఢిల్లీ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఇంధన పొదుపును ప్రోత్సహించేందుకు వీలుగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా గురువారం (మే 14) ఒక సంచలన ప్రకటన చేశారు. ఈ నూతన ప్రణాళిక ప్రకారం, ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు ఇకపై ప్రతి వారం రెండు రోజుల పాటు ఇంటి నుంచే పని (వర్క్ ఫ్రమ్ హోమ్) చేయాల్సి ఉంటుంది. ఢిల్లీ కేబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేఖా గుప్తా మీడియాతో మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోదీ గారి పిలుపు మేరకు, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు ఈ వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాం. ప్రభుత్వ రంగానికే కాకుండా, ప్రైవేట్ రంగానికి కూడా వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్ పాటించాల్సిందిగా సలహా జారీ చేస్తున్నాం. ప్రైవేట్ సంస్థల్లో కూడా ఈ విధానం సజావుగా అమలు జరిగేలా కార్మిక శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుంది," అని సీఎం స్పష్టం చేశారు. ఆదర్శం అనేది పైస్థాయి నుంచే ప్రారంభం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ అధికారులు, మంత్రుల కాన్వాయ్‌లలోని వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులకు కేటాయించే ఇంధన కోటాలో 20 శాతం కోత విధించారు. నెలకు 200 నుంచి 250 లీటర్ల పెట్రోల్ లేదా డీజిల్ పొందుతున్న వారికి కూడా ఈ తగ్గింపు వర్తిస్తుంది. కాలుష్యాన్ని తగ్గించడానికి, ఇంధనాన్ని ఆదా చేయడానికి ఢిల్లీలో త్వరలోనే ఒక రోజును 'వాహన రహిత దినోత్సవం' (కార్-ఫ్రీ డే) గా జరుపుకోనున్నట్లు సీఎం రేఖా గుప్తా ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులు సొంత వాహనాలను పక్కన పెట్టి ప్రజా రవాణాను ఆశ్రయించేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించింది. వాహన భత్యాలు పొందుతున్న అధికారులు మెట్రో లేదా బస్సులను ఉపయోగిస్తే, వారికి 10 శాతం అదనపు భత్యం అందించనున్నారు. దీనికోసం ప్రత్యేకంగా బస్ రూట్స్ కూడా నిర్దేశించనున్నారు. ముఖ్యంగా, సోమవారం నాడు ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు మెట్రో రైళ్లలోనే ప్రయాణించాలని ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యాలయాలకు రాకపోకలు తగ్గించే క్రమంలో, ప్రభుత్వంలోని అన్ని శాఖల సమావేశాలలో కనీసం 50 శాతం సమావేశాలను వర్చువల్ (ఆన్‌లైన్) పద్ధతిలోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే, న్యాయవ్యవస్థలో కూడా రద్దీని తగ్గించేందుకు వీలుగా కోర్టులలో జరిగే చాలా వరకు విచారణలను వర్చువల్ మోడ్‌లోనే నిర్వహించాలని ఢిల్లీ ప్రభుత్వం కోర్టులను అభ్యర్థించింది. ఆర్థిక క్రమశిక్షణలో భాగంగా రాబోయే మూడు నెలల పాటు ఢిల్లీ ప్రభుత్వం ఎలాంటి పెద్ద అధికారిక కార్యక్రమాలను, ఈవెంట్లను నిర్వహించబోదని సీఎం స్పష్టం చేశారు. అదే సమయంలో, దేశ రాజధానికి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఢిల్లీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రయాణ ప్రణాళికను (ట్రావెల్ ప్లాన్) సిద్ధం చేస్తుందని రేఖా గుప్తా వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాలు ఆర్థిక స్థిరత్వంతో పాటు ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు కూడా ఎంతో దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు.

# సామాన్యులకు పాల సెగ భారీగా
# పెరిగిన ధరలు, నేటి నుంచే కొత్త రేట్లు!

సామాన్యుడి వంటింట్లో మళ్ళీ ధరల మంట మొదలైంది. ప్రతిరోజూ ఉదయం ప్రతి ఇంట్లో తప్పనిసరిగా అవసరమయ్యే పాల ధరలను పెంచుతూ ప్రముఖ డైరీ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అమూల్, మదర్ డైరీ సంస్థలు లీటర్ పాలపై ధరలను సవరిస్తూ ప్రకటన విడుదల చేశాయి. ఇప్పటికే పెరుగుతున్న నిత్యావసర ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు పాల ధరల పెంపు మరో షాక్ ఇచ్చింది. ఇది సామాన్య ప్రజల నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారాన్ని చూపుతోంది. నిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సామాన్యులకు దేశీయ దిగ్గజ డైరీ సంస్థ అమూల్ (గాఎబశ్రీ) మరో చేదు వార్త చెప్పింది. అమూల్ బ్రాండ్‌ను మార్కెటింగ్ చేసే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (+జవీవీఖీ), అన్ని రకాల పాల ప్యాకెట్లపై లీటరుకు రూ. 2 పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో 500 మి.లీ అమూల్ గోల్డ్, అమూల్ శక్తి, అమూల్ తాజా ప్యాకెట్ల ధరలు ఒక్కో రూపాయి పెరిగాయి. అమూల్ బాటలోనే మదర్ డైరీ కూడా ఢిల్లీ-చీజ=, ఇతర ప్రాంతాల్లో లీటర్ పాలపై రూ. 2 పెంచుతున్నట్లు తెలిపింది. ఈ పెరిగిన ధరలు మే 14 నుండి దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్లలో అమలులోకి వచ్చాయి. అమూల్ గోల్డ్ ధర లీటరుకు రూ.68 నుండి రూ.70కి పెరగగా, అమూల్ తాజా ధర రూ.55 నుండి రూ.57కి పెరిగింది. మదర్ డెయిరీ గేదె పాలు లీటరుకు రూ.75 నుండి రూ.80కి చేరగా, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ. 69 నుండి రూ.72కి పెరిగింది. అధిక సేకరణ ఖర్చులు, సీజనల్ సరఫరా ఒత్తిళ్లు, పంపిణీ ఖర్చుల కారణంగా ఈ ధరలు పెరిగాయి. ఇప్పటికే దేశంలో ఇంధన కొరత కారణంగా నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పుడు పాల ధరలు సైతం పెరగడంతో వంటింటి ఖర్చు తడిసి మోపెడు కానుంది. పాల ధరల పెంపు అనేది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపే అంశం. మీరు అన్నట్లుగా, ఇటీవల కాలంలో పాల ధరలు పెరగడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.




పాల ధరలు పెరగడానికి ప్రధానంగా ఈ క్రింది 4 కారణాలు కనిపిస్తున్నాయి:

దాణా ఖర్చులు పెరగడం: పశువులకు పెట్టే గడ్డి, తవుడు, ఇతర పోషక ఆహారం ధరలు పెరగడం వల్ల పాల ఉత్పత్తి వ్యయం పెరిగింది.

రవాణా ఛార్జీలు: పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం వల్ల పాలను గ్రామాలనుండి నగరాలకు తరలించే ఖర్చు పెరిగింది.

వేసవి ప్రభావం: సాధారణంగా వేసవి కాలంలో పశువుల నుండి పాల దిగుబడి తగ్గుతుంది, ఇది డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసానికి దారితీస్తుంది.

నిర్వహణ ఖర్చులు: ప్యాకేజింగ్ మరియు విద్యుత్ ఛార్జీలు పెరగడం వల్ల డైరీ కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపై వేస్తున్నాయి.

చిన్న చిట్కా: ధరలు పెరుగుతున్న సమయంలో, లూజ్ మిల్క్ (విడిగా అమ్మే పాలు) కంటే ప్యాకెట్ పాలు లేదా ప్రభుత్వం సరఫరా చేసే పాల కేంద్రాల (ఉదాహరణకు తెలంగాణలో విజయ డైరీ) వద్ద ధరలు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.

# ప్రమాదాలకు నిలయంగా మారిన ఆదోని- మాధవరం రహదారి

### ఆదోని -మాధవరం రోడ్డు తక్షణమే మరమ్మతులు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్





**ఆదోని,జూలై22.అక్షర టైమ్స్:-** పాండవగల్లు పాతూరు ఆంజనేయస్వామి ద్వారం సమీపంలోని ఆదోని- మాధవరం ఆర్ అండ్ బి రహదారిపై ఏర్పడిన గుంతులను తక్షణమే పూడ్చి రోడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల డివైఎఫ్ఐ నాయకులు చిరంజీవి మోహన్ రెడ్డి వీరేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు గోవిందు మాట్లాడుతూ, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం గొంతులను పూడ్చి రోడ్లను బాగు చేశామని ప్రకటించినప్పటికీ, నెల రోజులు గడవక ముందే మళ్ళీ అదే రహదారిపై గుంతులు ఏర్పడాయని విమర్శించారు. రోడ్డుకు ఇరువైపులా అంచలు కోతకు గుర్తై అడుగు లోతు వరకు దిగిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు మార్గం ఇవ్వడానికి దివ్య చక్ర వాహనాలు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గణెకల్- పాండవగల్ మధ్య ఇటీవల్ల కాలంలోనే సుమారు పదిమంది వరకు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఆర్ అండ్ బి అధికారుల్లో ఎలాంటి స్పందన కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొన్ని రోజుల్లో శ్రావణమాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తుల రాకపోకలు పెరిగే అవకాశం ఉందని, మరిన్ని ప్రమాదాలు జరగక ముందే గుంతలును పూడ్చి రోడ్లకు ఇరువైపులా గరుసు వేసి అంచలను చదును చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన అనంతరం డివైఎఫ్ఐ నాయకులు గుంతుల్లో మట్టి వేసి పూడ్చి తమ నిరసనను వినూత్నశీగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

### నీట్ పేపర్ లీకేజ్ పై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### ఢిల్లీ నిరసనలో పోలీసుల బల ప్రయోగాన్ని ఖండించిన విద్యార్థి సంఘం..

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలిని డిమాండ్ చేసిన డిఎస్ఎఫ్



**ఆదోని,జూలై22.అక్షర టైమ్స్:-** దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డి ఎస్ ఎఫ్ డిమాండ్ చేయడమైనది. ఈ మేరకు బుధవారం ఆదోని ఆర్ట్స్ కళాశాల రోడ్డుపై డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దాణాపురం ఉదయ్, రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ దేశ విద్య వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే అత్యంత తీవ్రమైన ఘటన అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాటి చార్జ్ చేయడాన్ని డిఎస్ఎఫ్ తీవ్రంగా ఖండించింది. తమ హక్కుల కోసం ప్రజాస్వామ్యంబద్ధంగా పోరాడుతున్న విద్యార్థులపై బల ప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర పారదర్శక విచారణ నిర్వహించి బాధ్యతలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటతెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**నందవరం,జూలై22.అక్షర టైమ్స్:-** నందవరం మండలం పొనకలదిన్నె మరియు టీ.సోమలగూడూర్ గ్రామంలో పత్తి పంటలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై పలు కీలక సూచనలు సలహాలు వ్యవసాయ శాఖ అధికారి ఏవో సరిత అందజేశారు. పంటలో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు,ఎరువుల సమతుల్య వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడలు మరియు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర సస్యరక్షణ (ఖ్రావీ) విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు.అదేవిధంగా పంటను తరచుగా పరిశీలిస్తూ ప్రారంభ దశలోనే చీడపీడలను గుర్తించి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే పురుగుమందులను సిఫారసు చేసిన మోతాదులో వినియోగించాలని వ్యవసాయ శాఖ వారు రైతులకు సూచించారు. నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని రైతులకు తెలియజేశారు.ఎలనినో ప్రభావంతో రైతులు తక్కువ కాల పరిమితి గల సజ్జ,కొర్ర, వంటి పైర్లను సాగుచేసుకోవాలని, అంతర పంటలు మరియు మిశ్రమ పైర్లు సాగు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి,ఎఓ సరిత,పొనకలదిన్నె మరియు టీ.సోమలగుడూరు గ్రామ వ్యవసాయ సహాయకులు రాహుల్, రహీమా గ్రామ రైతులు పాల్గొనటం జరిగింది.

# పిఆర్ఎస్వైఎఫ్ ప్రథమ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కర




**ఎమ్మిగనూరు,జులై 22,అక్షర టైమ్స్:-** ప్రగతిశీల రెవల్యూషనరీ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ (PRSYF) ప్రథమ రాష్ట్ర మహాసభల లోగోను ఎమ్మిగనూరు జూనియర్ కళాశాల ముందు నేడు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిఆర్ఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ సావడి రఘునాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థి--యువజన సమస్యల పరిష్కారమే మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం విద్యా హక్కు, ఉపాధి హక్కు సాధన దిశగా పిఆర్ఎస్వైఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్వైఎఫ్ నాయకులు రాజు, మధు, జష్వా, ఆనంద్ రాజు, వీరేష్, నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.